W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

18-3-2026

వరంగల్



02

## ఔట్సోర్సింగ్ నియామక ఫైలును ఆమోదించండి

హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, ఇతర విధులు నిర్వహించడానికి 250 మంది సిబ్బందిని ఔట్సోర్సింగ్ విధానంలో నియమించేందుకు అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.



# ముంపు నివారణకు ప్రణాళికలు

## నాలాల వెడల్పుకు సరైన మార్కింగ్ చేయండి



06

- వరద ముంపు నివారణకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేయండి
- హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్
- దృశ్య మాధ్యమం ద్వారా నగరంలోని నాలా ల స్థితి గతుల పరిశీలన

గ్రేటర్ వరంగల్ నగరం లో వరదముంపు నివారణకు పక్కా ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉందని హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్‌లో బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాలతో పాటు ఇరిగేషన్ రెవిన్యూ సర్వే విభాగాలతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్, కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా దృశ్య మాధ్యమం ద్వారా గూగుల్, డ్రోన్ సర్వే ద్వారా సేకరించిన నగర మ్యాపింగ్ సంబంధిత సమాచారాన్ని స్క్రీన్ పై ప్రదర్శిస్తూ నగరం లో ప్రధాన నాలాలు ప్రారంభమయ్యి ముగిసే వరకు గల ప్రాంతాలను ఆయా ప్రాంతాల్లో వాటి వెడల్పులు ఇందుకు అవరోధంగా ఉన్న నిర్మాణాలు బ్రిడ్జిలు కల్వర్టులను కలెక్టర్‌కు వివరించారు.

మహా, వరంగల్ బ్యూరో



03

## హాస్పిటల్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

తొర్రూరు పట్టణంలోని విజయ లక్ష్మి హాస్పిటల్‌ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఆసుపత్రి సంబంధిత వైద్యుడిపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ నిమిత్తం ఈ తనిఖీ చేపట్టారు.



02

## అనారోగ్య బాధితులకు అండగా సీఎం సహాయనిధి

హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో హసన్పర్తి మండల సుదనపల్లె గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహా యనిధి నుంచి మంజూరైన రూ. 2,50,000 ఎల్ఓసి కాపీని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.



# ఔట్సోర్సింగ్ నియామక ఫైలును ఆమోదించండి

## సీఎంకు వినతిపత్రం అందజేసిన మంత్రి, మేయర్, ఎమ్మెల్యేలు

**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాద్ అసెంబ్లీ ప్రాంగణంలో మంగళవారం గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శానిటేషన్, ఇతర విధులు నిర్వహించడానికి 250 మంది సిబ్బందిని ఔట్సోర్సింగ్ విధానంలో నియమించేందుకు అనుమతులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. దీనికి సంబంధించిన ఫైల్ ప్రస్తుతం మున్సిపల్ శాఖ ఉన్నతాధికారుల వద్ద ఉన్నందున దానిని ఈ మార్చి నెలాఖరు నాటికి ఆమోదించాలని అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ, నగర మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు కలిసి విజ్ఞప్తి చేయగా ఇందుకు సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ, ఈ నెలాఖరు నాటికి మంజూరు చేసే దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# ఉస్మానియా మసీదులో పూర్తయిన ఖురాన్ పఠనం



**మహా వరంగల్ బ్యూరో:** పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా వరంగల్ నగరంలో ఒక చిరస్మరణీయ మైన సంఘటన జరిగింది. ఇంతజార్గంజ్ ఉస్మానియా మసీదులో తరావీహ్ నమాజ్ అనంతరం పవిత్ర ఖురాన్ ను పూర్తి చేసినందుకు గాను, అక్కడి భక్తులు ఇమామ్ మౌజన్ ను అభినందించి, వారికి ఒక విలువైన బహుమతిని అందజేశారు. వరంగల్ చౌరస్తాలో గల ఇంతజార్గంజ్ పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఉస్మానియా మసీదులో తరావీహ్ నమాజ్ సమయంలో పవిత్ర ఖురాన్ పఠనం పూర్తయిన సందర్భంగా, ఆ మసీదు ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ రఫీక్ సాహిబ్ ఒక ప్రత్యేకమైన చొరవ తీసుకుని, మసీదు ఇమామ్ ఖతీబ్ అయిన మౌలానా ముహమ్మద్ యాకూబ్ సాహిబ్ ఖాస్మికి ఒక ఐఫోన్ తో పాటు ఇతర విలువైన వస్తువులను బహుమతిగా అందజేశారు. అదేవిధంగా, మసీదు ముఅజ్జిన్ అయిన హాఫిజ్ ముహమ్మద్ హబీబ్ సాహిబ్ కు కూడా ఒక విలువైన మొబైల్ ఫోన్, ఇతర బహుమతుల తో పాటు నగదును అందజేశారు. రంజాన్ మాసంలోని షబ్బే మేరాజ్ రాత్రి ఈ కార్యక్రమం జరిగింది, ఇందులో తరావీహ్ అనంతరం సామూహిక ప్రార్థన నిర్వహించారు. ప్రార్థన ముగింపులో, మసీదు లోని భక్తులు ఇమామ్, ఖతీబ్‌ల సేవలను ప్రశంసించి వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడు ముహమ్మద్ అలీ, ఉపాధ్యక్షుడు ముహమ్మద్ నజీర్, ట్రస్టీ ముహమ్మద్ జాఫర్, సంయుక్త కార్యదర్శి ముహమ్మద్ రషీద్ సహా మసీదు కమిటీ సభ్యులు, ఇతర సభ్యులు, భక్తులు కూడా పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ చొరవను భక్తులు ఎంతగానో ప్రశంసిస్తున్నారు. అంతేకాకుండా ఇది ఇతర మసీదులకు ఒక ఆదర్శ ప్రాయంగా నిలుస్తుందని అభివర్ణించారు.

# అనారోగ్య బాధితులకు అండగా సీఎం సహాయనిధి

## బాధిత కుటుంబానికి రూ. 2,50,000 ఎల్‌ఓసిని అందజేసిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**మహా వరంగల్ బ్యూరో:** హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో హన్మకొండ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలో హసన్పర్తి మండల సుదనపల్లె గ్రామానికి చెందిన గుర్రం శ్రీనివాస్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నేపథ్యంలో అతనికి చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.2,50,000 ఎల్ ఓ సి కాపీని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ ఎల్‌ఓసి ద్వారా హైదరాబాద్ నిమ్స్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదల వైద్య అవసరాల విషయంలో అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని, స్థానిక శాసనసభ్యుడిగా తన దృష్టికి వచ్చే ప్రతి అనారోగ్య సమస్యపై తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. అలాగే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేస్తూ, లక్షల రూపాయలు ఖర్చయ్యే ప్రైవేట్ ఆసుపత్రుల చికిత్సలకు వెళ్లి అప్పుల పాలు కాకుండా, ప్రభుత్వ నిమ్స్ వంటి ఆసుపత్రుల్లో తాను అందించే ఎల్‌ఓ సి ల ద్వారా ఉచితంగా మెరుగైన వైద్యం పొందాలని సూచించారు. అనంతరం బాధితుడు గుర్రం శ్రీనివాస్ కుటుంబ సభ్యులు, ఆపద్కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# సీనియర్ జర్నలిస్ట్‌కు ఆత్మీయ పరామర్శ

**టీఎస్ జేయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , జిల్లా నేతలు**

జనగామ మహా: జనగామ  జిల్లా లింగాల ఘణపురం మండలం వడ్డిచర్ల కు చెందిన సీనియర్ జర్నలిస్ట్ చిటుకుల ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసు కున్న తెలంగాణ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్, వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఈద శ్రీనాథ్ ఆంజనేయులు నివాసానికి వెళ్లి ఆయనను  పరామర్శించారు. మంగళవారం ఆంజనేయు లు స్వగ్రామమైన వడ్డిచర్లకు చేరుకున్న వారు ఆయన ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ఆయన కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. వారి వెంట టీఎస్‌జేయూ జనగామ జిల్లా అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్, ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్, కోశాధికారి కొన్నె ఉపేందర్, కార్యనిర్వహణ కార్యదర్శి కౌశిక్, సహాయ కార్యదర్శి గండి ప్రవీణ్, కార్యవర్గ సభ్యులు అఫ్రోజ్ తదితరులు ఉన్నారు.



# మురికి నీటి వివాదంలో ముగ్గురికి గాయాలు


**మహా వరంగల్ బ్యూరో:** వరంగల్  జిల్లా  గీసుగొండ మండలంలోని  మచ్చాపూర్ గ్రామానికి చెందిన పత్తిపాక లలిత, భర్త నారాయణ ల తో పాటు భారతమ్మ  పై అదే గ్రామానికి చెందిన నిందితులు పత్తి పాక విష్ణు తండ్రి శంకరయ్య, తో కలిసి పత్తిపాక నిర్మల భర్త శంకరయ్య మురికి నీటి వివాదం ఘర్షణకు దారి తీసిన ఘటన లో నిందితులు ముగ్గురి పై దాడి చేశారని మంగళవారం గీసుగొండ పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు. వివరాలు కెళ్తే...పిర్యాదురాలు పత్తిపాక లలిత తెలిపిన ప్రకారం దాడి జరిగిన తీరును గీసుగొండ పోలీస్ ఇన్స్పెక్టర్ డి విశ్వేశ్వర్ వివరిస్తూ తేదీ 13 3 2026 మధ్యాహ్నం 3 గంటలకు ఫిర్యాది ఇంటి పక్కన ఉన్న నిందితులు  వాడుతున్న మురుగు నీరు ఫిర్యాదురాలి  స్థలంలోకి వస్తుందని వారు మట్టితో అడ్డుకట్ట వేసుకోగా నిందితుడు పత్తిపాక విష్ణు ఫిర్యాదురాలి తో గొడవపడి ఆమెను నానా బూతులు తిట్టడం తో పాటు ఫిర్యాదు భర్తను కూడా కిందపడేసి చాతి పై కొట్టగా అక్కడికి వెళ్లిన లలితను ప్లాస్టిక్ పైపు తో తలపై కొట్టగా ఫిర్యాదు ముక్కు నుండి రక్తం వస్తున్న క్రమంలో ఈ గొడవను ఆపడానికి వెళ్లిన ఫిర్యాదు ఇంటి పక్కనే ఉన్న పత్తిపాక భారతమ్మ ను కూడా నిందితురాలు వెదురు కర్రతో  ఎడమ కాలు పై ఇష్టం వచ్చినట్టు దాడి చేయగా భారతమ్మ కు తీవ్ర గాయాలైయ్యాయి. అనంతరం గాయపడిన పత్తిపాక భారతమ్మ ను అలాగే ఫిర్యాదురాలిని చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజిఎం కు తరలించారు.  చికిత్స పొందిన అనంతరం బాధితురాలు



గీసుగొండ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా పోలీసులు నిందితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ డి విశ్వేశ్వర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# హాస్పిటల్ సిబ్బందికి షోకాజ్ నోటీసులు

**తొర్రూరు, మహా:** తొర్రూరు పట్టణంలోని విజయ లక్ష్మి హాస్పిటల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ రవి రాథోడ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇటీవల ఆసుపత్రి సంబంధిత వైద్యుడి పై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో విచారణ నిమిత్తం ఈ తనిఖీ చేపట్టారు. కాగా తనిఖీకి వెళ్లిన సమయంలో ఆసుపత్రి మూసివేసి ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా అక్కడ సంబంధిత సిబ్బందికి షోకాజ్ నోటీసులు జారీ చేయడం జరిగింది.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మాట్లాడు తూ, ఆసుపత్రుల నిర్వహణ లో నిర్లక్ష్యం, నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం అస్సలు సహించబోమని స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రతి ఆసుపత్రి యాజమాన్యం, సిబ్బందిపై ఉందని తెలిపారు. ఈ సంఘటనపై పూర్తిస్థాయి నివేదిక ను సిద్ధం చేసి, తదుపరి చర్యలు తీసుకోబడతాయని ఆయన పేర్కొన్నారు.



# ఎనర్జీ సేవింగ్ అవేర్‌నెస్, ట్రైనింగ్ ప్రోగ్రామ్

**హన్మకొండ మహా:** నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ లో ఉద్యోగుల కోసం "ఎనర్జీ సేవింగ్ అవేర్‌నెస్, ట్రైనింగ్ ప్రోగ్రామ్" 2026 మార్చి 17న ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఫెసిలిటీ ఎనర్జీ ఆడిట్ కమిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది కలిపి మొత్తం 648 మంది ఉద్యోగులు వివిధ బ్యాచ్‌ల ద్వారా పాల్గొంటున్నారు. విద్యుత్ వినియోగంలో సమర్థత, శక్తి సంరక్షణపై అవగాహన పెంపు, క్యాంపస్ లో విద్యుత్ వృథాను తగ్గించడం ఈ కార్యక్రమం ముఖ్య లక్ష్యాలు. తదుపరి దశలో విద్యార్థులు పరిశోధకులకు కూడా ఈ అవగాహన కార్యక్రమాన్ని విస్తరించాలని సంస్థ ప్రణాళిక రూపొందించింది. ప్రో.. బిద్యదర్ సుబుద్ధి మాట్లాడుతూ, విద్యా సంస్థలు శక్తి సంరక్షణలో ముందుండాలని, సమర్థవంతమైన మౌలిక వసతులు మరియు బాధ్యతాయుత వినియోగం ద్వారా ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. విద్యార్థులు సిబ్బంది స్థిరమైన అలవాట్లు అలవరచుకుని, అవగాహన పెంపొందించి, పాఠ్యాంశాలలో కూడా శక్తి సంరక్షణను భాగం చేయాలని ఆయన సూచించారు. ప్రొఫ్. ఏ. వీరేశ్ బాబు, హెడ్, శక్తి



నిర్వహణను బలోపేతం చేయడంలో ఇటువంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. ప్రొఫ్. బి. ఎల్. నరసింహరాజు, ఎలక్ట్రికల్ మెయింటెనెన్స్, క్యాంపస్‌లో వ్యవస్థీకృత ఎనర్జీ మానిటరింగ్‌పై ఎనర్జీ ఆడిట్ కమిటీ చేపట్టిన చర్యలను వివరించారు. డి. రవికుమార్, టెక్నికల్ ఆఫీసర్ ప్రోగ్రామ్ కో.. ఆర్డినేటర్, కార్యక్రమం లక్ష్యాలు అవగాహనపై సమగ్ర వివరణ ఇచ్చారు. డి. రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ సైంటిఫిక్ ఆఫీసర్, రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని ప్రాయోగిక శక్తి సంరక్షణ విధానాలపై సాంకేతిక సెషన్లు నిర్వహించారు.





# రైతులకు సకాలంలో రాయితీలను అందజేయాలి

## జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి

**హన్మకొండ మహా:** ఉద్యాన పంటలు సాగు చేస్తున్న రైతులకు సకాలం లో రాయితీలను అందించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. మంగళవారం ప్రభుత్వ రాయితీతో డ్రిప్పు విధానంలో హనుమకొండ జిల్లా దామెర మండలం పులకుర్తిలో ఆయిల్ పంప్ పంట, నడికూడ మండలం నర్సక్క పల్లి లో మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. సంబంధిత రైతులకు ప్రభుత్వం నుండి రాయితీపై వచ్చిన డ్రిప్పు పరికరాలను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆయా పంటలకు సంబంధించిన వివరాలను రైతులు, ఉద్యాన శాఖ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆయిల్ పామ్ మొక్కను జిల్లా కలెక్టర్ నాటారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్, మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న మిర్చి పంటల రైతులు రాయితీని సద్వినియోగం చేసుకొని మంచి లాభాలు వచ్చే విధంగా పంట ఉత్పత్తి సాధించాలన్నారు. జిల్లా ఉద్యాన శాఖ అధికారి అనసూయ, పరకాల ఆర్డీఓ నారాయణ, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**హన్మకొండ మహా:** హనుమకొండ జిల్లా దామెర లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరాన్ని కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ ప్రత్యేక వైద్య శిబిరంలో, జనరల్ మెడిసిన్, ఎముకలు కీళ్లు, కంటి, దంత, పిల్లల వైద్య నిపుణులు పాల్గొని వైద్య సేవలను అందించారు. వైద్య శిబిరంలో వైద్యులు ప్రజలకు ఉచిత సేవలు అందిస్తుండ గా ఓ పి విభాగం తదితర సేవలను కలెక్టర్ పరిశీలించారు. 375 మంది కీ వైద్య పరీక్షలు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఓ పి నమోదు, ఫార్మసీ, షోరూం లని కలెక్టర్ సందర్శించారు. ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వైద్యులు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య, పరకాల ఆర్డిఓ డాక్టర్ కన్నం నారాయణ, దామెర తహసిల్దార్ జ్యోతి వరలక్ష్మి దేవి, స్థానిక సర్పంచ్ కల్పన, వైద్యాధికారులు డాక్టర్ మహేంద్ర, డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శాంతి ప్రియ, డాక్టర్ ఎస్ కే జాస్మిన్ మెహర, డాక్టర్ ప్రమోద్, సిబ్బంది పాల్గొన్నారు.

# శిశు గృహ పిల్లలకు సమర్ధవంతంగా సేవలందించాలి

**హన్మకొండ మహా:** మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లాలో నిర్వహిస్తున్న శిశుగృహ (ప్రత్యేక దత్తత విభాగం–జిల్లా బాలల సంరక్షణ సేవా కేంద్రాలను మంగళవారం జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి సందర్శించారు. ఈ సందర్భంగా శిశుగృహంలోని సదుపాయాలు, బాలల సంరక్షణ, పోషణ, ఆరోగ్య పరిస్థితులు, భద్రతా చర్యలను కలెక్టర్ సమగ్రంగా పరిశీలించారు. అక్కడ ఉన్న చిన్నారులతో మమేకమై వారి ఆరోగ్యం, ఆహారం, సంరక్షణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. శిశుగృహంలో పిల్లలకు శుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడంతో పాటు, వారి శారీరక మానసిక అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రత్యేక దత్తత ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించబడేలా చూడాలని ఆదేశించారు.

అలాగే జిల్లా బాలల సంరక్షణ సేవల ద్వారా అవసరమైన సహాయం ప్రతి బాలుడికి అందేలా కృషి చేయాలని, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేయాలని తెలిపారు, కాగా కేంద్ర దత్తత వనరుల ప్రాధికార సంస్థ నిబంధనలకు అనుగుణంగా సిద్ధిపేట జిల్లా ఇందిరమ్మ కాలానికి చెందిన అర్హులైన దంపతులు జూపల్లి రాజు లక్ష్మీ దంపతులకు మూడు నెలల మగ శిశువును




చట్టబద్ధమైన దత్తత కలెక్టర్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎం విశ్వజ, ఇంచార్జి డిసిపివో ఎస్ ప్రవీణ్ కుమార్, శిశు గృహ ఇంచార్జి మేనేజర్ మాధవి, సోషల్ వర్కర్ సంగి చైతన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**తొర్రూరు మహా:** తొర్రూరు మండలంలోని నాంచారి మడూరు గ్రామంలో ఎంజెపి బీసీ బాలుర గురుకుల డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) క్యాంపులో భాగంగా 6వ రోజు సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (హన్మకొండ) ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిషన్ రావు,కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హరి ప్రసాద్ లు మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి రక్తదానం చేయడం ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ గిరి ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ రేవ్యా నాయక్, కళాశాల హెల్త్ సూపర్వైజర్ బి. విక్టోరియా, అధ్యాపకులు,వలంటీర్లు పాల్గొన్నారు.

# తహసీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

**మహా వరంగల్ బ్యూరో:** ప్రజా పాలన--పట్టణ ప్రగతి 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళ వారం నర్సంపేట తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్ కార్యాలయంలో నిర్వహణ లో ఉన్న రికార్డులు, కార్యాల య పరిసరాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై కలెక్టర్ సమీక్షించారు. రికార్డులను సక్రమంగా నిర్వహిస్తూ, ప్రజలకు పారదర్శకంగా సేవలు అందించాలన్నారు. అదేవిధంగా 99 రోజుల కార్యక్రమం అమలు తీరును పరిశీలించిన



కలెక్టర్, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా సేవలను వేగవంతంగా అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యాలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపారు. ప్రజల వినతులను ఆలస్యం చేయకుండా పరిష్కరించడంలో అధికారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవిచంద్ర రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు భూమి సారాన్ని సంరక్షించుకోవాలి





**మహా వరంగల్ బ్యూరో:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మంగళవారం నర్సంపేట మండలం రాజుపేట గ్రామంలోని రైతు వేదికలో సహజ వ్యవసాయం (నేచురల్ ఫార్మింగ్)పై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద హాజరైయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల ఎంపిక పై రైతులకు అవగాహన, శిక్షణ చాలా అవసరమని పేర్కొన్నారు. సహజ వ్యవసాయం ద్వారా పంటల ఉత్పత్తి ఖర్చులు గణనీయంగా తగ్గడంతో పాటు భూమి సారాన్ని సంరక్షించుకోవచ్చని తెలిపారు. ఎక్కువగా పురుగు మందులు ఎరువులు వాడడం వల్ల ఆరోగ్య సమస్యలకు వస్తున్నాయని, వాటి నివారణకు పురుగు మందులు లేని నాణ్యమైన ఆహారం అవసరమని తెలియజేశారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి, సహజ పద్ధతులను అనుసరించడం ద్వారా ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తులను పెంచవచ్చని రైతులకు సూచించారు. అనంతరం రైతులకు సహజ వ్యవసాయం కోసం అవసరమైన నేచురల్ ఫార్మింగ్ కిట్లను జిల్లా కలెక్టర్ గారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడి అగ్రికల్చర్ అనురాధ, హార్టికల్చర్ అధికారి శ్రీనివాస్ రావు, నర్సంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు దామోదర్ రెడ్డి , వ్యవసాయ అధికారి కృష్ణ, నర్సంపేట తహసీల్దార్ రవిచంద్రారెడ్డి, సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల అభివృద్ధిపై జాతీయ సదస్సు





**మహా వరంగల్ బ్యూరో:** 99 రోజుల ప్రజా పాలన--పట్టణ ప్రగతి ప్రణాళికలో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల (ఆటోనమస్) వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, రూసా (పీఎం ఉష) సహకారంతో "రీసెంట్ అడ్వాన్స్ ఇన్ ప్లాంట్ సైన్స్ -- ఇష్యూస్ అండ్ ఛాలెంజెస్ ఇన్ క్రాప్ ఇంప్రూవ్‌మెంట్" అంశం పై ఒక రోజు జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సును జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొ. కె. ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శాస్త్రీయ పరిశోధనలు రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలని, పంటలలో వైవిధ్యం తీసుకురావడానికి విద్యార్థులు పరిశోధనలకు ముందుకు రావాలని సూచించారు. ఉపకులపతి ప్రొ. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ వృక్షశాస్త్ర పరిశోధనలు వ్యవసాయ అభివృద్ధికి కీలకమని తెలిపారు. సదస్సులో ప్రముఖులు ప్రొ. వర ప్రసాద్, ప్రొ. ఎన్. రామస్వామి, ప్రొ. ఎం.డి. ముస్తఫా, ప్రొ. బత్తిని చంద్రమౌళి, ప్రొ. జి. పోషయ్య తదితరులు పాల్గొని పంటల అభివృద్ధి, బయోటెక్నాలజీ, పరిశోధన అవసరాలపై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. మల్లం నవీన్ మాట్లాడుతూ పరిశోధనలకు కళాశాలలో ప్రాధాన్యత ఇస్తున్నామని, విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సదస్సు కన్వీనర్ డా. ఎం. రాంబాబు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులకు శాస్త్రీయ అవగాహన కల్పించడంలో కీలకంగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# ముంపు నివారణకు పక్కా ప్రణాళికలు



**మహా వరంగల్ బ్యూరో:** గ్రేటర్ వరంగల్ నగరం లో వరదముంపు నివారణకు పక్కా ప్రణాళికలు తయారు చేయాల్సిన అవసరం ఉందని హన్మకొండ జిల్లా కలెక్టర్, బల్దియా కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ అభిప్రాయపడ్డారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా కు చెందిన ఇంజనీరింగ్ టౌన్ ప్లానింగ్ విభాగాలతో పాటు ఇరిగేషన్ రెవిన్యూ సర్వే విభాగాలతో నిర్వహించిన సమావేశం లో కలెక్టర్, కమిషనర్ పాల్గొని సమర్థవంతం గా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా దృశ్య మాధ్యమం ద్వారా గూగుల్, డ్రోన్ సర్వే ద్వారా సేకరించిన నగర మ్యాపింగ్ సంబంధిత సమాచారాన్ని స్క్రీన్ పై ప్రదర్శిస్తూ నగరం లో ప్రధాన నాలాలు ప్రారంభమయ్యి ముగిసే వరకు గల ప్రాంతాలను ఆయా ప్రాంతాల్లో వాటి వెడల్పులు ఇందుకు అవరోధం గా ఉన్న నిర్మాణాలు బ్రిడ్జి లు కల్వర్టు లను కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తం గా యు జీ డి నిర్మాణ నేపథ్యం లో స్టాం వాటర్ డ్రైన్ ల ఏర్పాటుకు ఇరిగేషన్, సర్వే విభాగాలు సంయుక్తం గా సమగ్ర సర్వే చేపట్టాలని ఇందుకోసం సంబంధిత కన్సల్టెన్సీ వారితో సమావేశం నిర్వహించి డేటా సేకరించడం జరుగుతుందని నగర పరిధి లో గల 130-140 వాటర్ బాడీస్ వాటికి అనుసంధానమై ఉన్న నాలాల సమాచారాన్ని ఇరిగేషన్ విభాగం వారు అందజేయాలని నగరం లోని ప్రధాన నాలాలు వాటికి కనెక్ట్ అయి ఉండే నాలా ల పై సర్వే నిర్వహించి సమాచారం అందించాలని, ప్రస్తుతం ప్రాజెక్ట్ ప్రిపరేషన్ దశలో ఉన్నందున ఎన్ ఐ టి వారి సహకారాన్ని తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. బల్దియా పరిధి లోని 66 డివిజన్ ల పరిధి లో పక్కా గా నాలా మార్కింగ్ చేయాలని నాలా లు గతం లో ఏవిధం గా ఉండేవని ప్రస్తుతం వాటి స్థితి గతులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఒక్కో నాలా ఎంత వెడల్పు ఉండాలి వంటి అంశాల పై సమగ్రం గా అధ్యయనం చేయాలని, నాలా విస్తరణ లో ఏమైనా నిర్మాణాలు ప్రభావితం అయ్యే అవకాశం ఉన్న వాటిని గుర్తించి అంచనాలు తయారు చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం లో బల్దియా ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్ రావు, సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏ డి సర్వే శ్రీనివాసులు ఈ ఈ లు రవి కుమార్ సంతోష్ బాబు ఇరిగేషన్ డి ఈ హర్షవర్ధన్ సుచరణ్ బల్దియా డి ఈ లు మొజామిల్ రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.